# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక రెండవ డివిజన్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయుటకు విచ్చేస్తున్న మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు,మేయర్ పూలకొల్లు నీరజా డివిజన్ కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వరావు ఈ కార్యక్రమం నేడు ఉదయం 10 గంటలకు రెండో డివిజన్ రామాలయం వద్ద జరుగును. ఈ కార్యక్రమానికి 2,4 డివిజన్ల ప్రజలు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అత్యధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయగలరు.





జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం | 23 | మే | 2025 ◆ పేజీలు : 6



# భూసమస్యలను పరిష్కరించేందుకే భూభారతి

- జూన్ 2 నుండి రెవెన్యూ గ్రామాలలో భూభారతి సదస్సులు.
- తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తాం.
- రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి,ఎమ్మెల్యే రాందాస్ నాయక్.

**కారేపల్లి, మే22, ప్రజాజ్యోతి:** రైతుల భూ సమస్యలన్నిటిని పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూభారతి చట్టాన్ని అమలు చేస్తుందని రాష్ట్ర రెవిన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రమైన సింగరేణిలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు ఇంట్లో వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ తో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రెవిన్యూ మంత్రి పొంగులేటి మాట్లాడుతూ భూభారతి చట్టం రాష్ట్రంలో జూన్ రెండవ తేదీ నుండి పూర్తి స్థాయిలో అమలు చేయనున్నట్లు తెలిపారు.ప్రతి రెవిన్యూ గ్రామంలో మండల రెవిన్యూ అధికారులు సదస్సులు నిర్వహించి, భూ సమస్యలు పరిష్కరించి భూభారతి చట్టం ద్వారా భూమికి సంబంధించిన హక్కులు కల్పించడం జరుగుతుందన్నారు. భూభారతి చట్టంతో రైతులకు మేలు జరుగుతుందన్నారు.

**తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది.**

ఇటీవల కురిసిన వర్షాలకు కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యం తడిసిపోయి ఉన్న దానిని రైతులు ఎలాంటి నష్టపోకుండా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని

మిగతా 2 లో...



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలి

జూన్ 2 కల్లా పైలట్ మండలంలో దరఖాస్తులన్నింటికి పరిష్కారం చూపాలి

ఎదులాపురం మునిసిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దాలి

కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి, ఎదులాపురం మునిసిపాలిటీ అభివృద్ధి పై సమీక్ష చేసిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** స్థానిక ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి, ఎదులాపురం మునిసిపాలిటీ అభివృద్ధి పై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను అధికారులు చిత్తశుద్ధి తో పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల క్రింద మొదటి విడతగా ప్రతి మండలంలోని ఒక్కో గ్రామాన్ని ఎంపిక

మిగతా 2 లో...

# ఇందిరమ్మ రాజ్యంతోనే సొంత ఇంటి కలకు శ్రీకారం ఎమ్మెల్యే మట్టా

- 37 ఇందిరమ్మ ఇండ్లకు ప్రొసీడింగ్ ఆర్డర్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే




**సత్తుపల్లి మే22 (ప్రజాజ్యోతి) :** నిరుపేదలు లబ్ధి చెందాలన్నా, అభివృద్ధి చెందాలన్నా , ఇందిరమ్మ రాజ్యంతోనే లబ్ది పొందుతారని, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. మండల పరిధిలోని బేతుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు ప్రోసిడింగ్ ఆర్డర్ కాపీలను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో ఎక్కడ ఒక్క ఇల్లు ఇచ్చిన దాఖలు లేవని,గత ప్రభుత్వం కంటే ముందు ఎక్కడ చూసినా ఇందిరమ్మ ఇల్లు మాత్రమే ఉండేవని, ప్రభుత్వం ఏర్పడిన కొద్ది కాలంలోనే, 18 నెలల్లోనే నిరుపేదలకు అండగా ఉంటూ,వారి అభివృద్ధే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,

మిగతా 2 లో...

# ఖమ్మం రూరల్ మండలంలో రోడ్ల అభివృద్ధి, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంఖుస్థాపన

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి తో పని చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మంత్రి, ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి, పలు రోడ్డు విస్తరణ, పాఠశాల అదనపు తరగతి గది నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి, ముత్తగూడెం వద్ద రూ. 800 లక్షలతో తిరుమలాయపాలెం నుండి తాలేసు తాండ వరకు రోడ్డును రెండు వరసల రోడ్డు గా అభివృద్ధి, ఎన్ఎస్పీ కెనాల్ పై హై లెవెల్ వంతెన నిర్మాణ పనులకు, ఎం.వి. పాలెం ప్రాథమిక పాఠశాలలో

మిగతా 2 లో...

## భూసమస్యలను పరిష్కరించేందుకే భూభారతి.

(మొదటి పేజీ తరువాయి...)

రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బోనస్ పైకాన్ని రైతుల ఖాతాలో త్వరలోనే జమ చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు.

**అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం**

తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని మంత్రి తెలిపారు.ఈ సంవత్సరం ప్రతి నియోజకవర్గానికి 3500 మంజూరు చేయడం జరిగిందని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకున్న గ్రామాలలో ఇప్పటికే ఆ ఇళ్ల నిర్మాణం పూర్తయ్యాయి అన్నారు. నిర్మాణం పూర్తి చేసుకున్న వెయ్యి ఇళ్లు జూన్ మొదటి తేదీననే గృహప్రవేశాలు చేయనున్నట్లు తెలిపారు.

**త్వరలోనే వెయ్యి మంది సర్వేయర్లు**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి నామమాత్రంగా ఉన్నప్పటికీ రైతుల భూ సమస్యలను సర్వే చేసేందుకు వెయ్యి మంది అనుభవజ్ఞులైన సర్వేయర్లును ప్రభుత్వం నియమిస్తుందన్నారు. ఇప్పటికే ఆరు వేల మంది సర్వేయర్లకు రెండు నెలల శిక్షణ కూడా శిక్షణ కూడా ఇస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెఫెడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రా రాజశేఖర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బానోతు విజయ బాయి, మేకల మల్లి బాబు యాదవ్, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం రూరల్ మండలంలో రోడ్ల అభివృద్ధి, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంఖుస్థాపన

(మొదటి పేజీ తరువాయి...)

రూ. 13.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న అదనపు తరగతి గది నిర్మాణ పనులకు, రూ. 1400 లక్షలతో పొన్నెకల్ నుండి పిట్టలవారిగూడెం రోడ్డు, రెండు వరసల రోడ్డుగా అభివృద్ధి పనులకు, కాచిరాజుగూడెం వద్ద రూ. 1900 లక్షలతో చింతపల్లి నుండి కాచిరాజుగుడెం వరకు రోడ్డును రెండు వరసల రహదారిగా అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేశారు. ఎం.వి. పాలెం ప్రాథమిక పారశాల వద్ద ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంత్రి, మంజూరు పత్రాలు అందజేశారు.పనులు నాణ్యతతో, సకాలంలో పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంతోనే సొంత ఇంటి కలకు శ్రీకారం ఎమ్మెల్యే మట్టా.

(మొదటి పేజీ తరువాయి...)

మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు పనిచేస్తున్నారన్నారు. నిరుపేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు ఉచిత విద్యుత్, గ్యాస్,రుణమాఫీ,ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు మహాలక్ష్మి పథకం వంటివి నిరుపేదలకు ఎంతో లబ్ధి చేకూరిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలో ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చేసిన ప్రభుత్వం ఎక్కడా లేదని,కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమైందని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వము అని, ప్రజలందరూ కలిసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించు కున్నారు కాబట్టి ప్రతి గడపగడపకు లబ్ధి చేకూరాలని,సంక్షేమ పథకాలు అందాలని ఇందిరమ్మ రాజ్యంలో అందరం బాగుపడ్డాము అని ప్రతి ఒక్కరు అనుకునే విధంగా పరిపాలన ముందుకు సాగుతుందని అన్నారు. ఈరోజు నుండే ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణం మొదలు పెట్టుకోవాలని ప్రతి సోమవారం రికార్డ్ నమోదు చేస్తే,బిల్లులు వస్తాయని త్వరితగతిన సొంతింటి కల నిర్మాణం పూర్తి చేసుకొని సంతోషంగా ఉండాలని లబ్ధిదారులకు తెలియజేశారు. నియోజకవర్గంలో 581 ఇండ్లు మంజూరు అయ్యాయని, సత్తుపల్లి నియోజకవర్గం అగ్రగామిలో ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, చల్లగుండ్ల నరసింహారావు,గాదె చెన్నారావు,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,దొడ్డ శ్రీనివాసరావు,కమల్ పాషా, శివ వేణు కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ సభ్యులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

(మొదటి పేజీ తరువాయి...)

చేసి జిల్లా వ్యాప్తంగా 875 ఇండ్లు మంజూరు చేయగా, 475 ఇండ్లు గ్రౌండింగ్ అయినట్లు తెలిపారు. 420 కి పైగా ఇండ్లు బేస్మెంట్ లెవల్ పూర్తి చేయగా, మొదటి విడత లక్ష రూపాయలు మంజూరు చేశామన్నారు. ప్రస్తుతం ఇండ్లు కట్టుకొవడానికి సిద్ధంగా లేని వారి నుండి అంగీకారం తీసుకొని, అర్హులైన మరొకరికి మంజూరుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. డ్వాక్రా ద్వారా రుణాలు అవసరమయ్యే వారికి అందించాలని, డ్రాప్ అయ్యే వారిని రెండో విడతలో కేటాయించాలని అన్నారు. ప్రతి సోమవారం విడతల వారి డబ్బును మంజూరు చేసి, లబ్ధిదారులకు అందిస్తున్నామన్నారు.రెండో విడత క్రింద నియోజక వర్గానికి 3500 ఇండ్లు కేటాయించగా, జిల్లాకు 17983 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు లక్ష్యం కేటాయించామన్నారు. 12276 ఇండ్లకు సంబంధిత నియోజకవర్గాల నుండి మంజూరు కు ప్రతిపాదనలు రాగా, ఇప్పటివరకు 7212 ఇండ్లు ఇంచార్జ్ మంత్రివర్యుల ఆమోదం పొంది, జాబితా అందిందన్నారు.డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి, లబ్ధిదారుల జాబితా వచ్చే నెల మొదటి వారంలో పూర్తి చేయాలన్నారు. అర్హులైన లబ్ధిదారుల ఎంపికకు విధి విధానాలు ఖచ్చితంగా అమలు పర్చాలన్నారు. కడు పేదవారు, ఇండ్ల స్థలం లేనివారిని ఎంపిక చేయాలన్నారు.భూ భారతి–2025 క్రింద ప్రతి మండలంలో అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు. పైలట్ ప్రాజెక్ట్ క్రింద జిల్లాలోని నేలకొండపల్లి మండలాన్ని ఎంపిక చేసి, మండలంలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యల దరఖాస్తులు స్వీకరించామన్నారు. రెండో విడతగా జిల్లాలోని బోనకల్ మండలంలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించామన్నారు.నేలకొండపల్లి మండలంలో రెవెన్యూ సదస్సుల ద్వారా 3264 దరఖాస్తులు స్వీకరించగా, అందులో 1786 సాదా బైనామ దరఖాస్తులు ఉన్నట్లు తెలిపారు. కోర్ట్ నుండి సాదా బైనామా విషయమై కేస్ వెకేట్ కాగానే, దరఖాస్తులు పరిష్కారం చేసేలా విచారణలు, సర్వేలు పూర్తిచేసి, సిద్ధం చేయాలన్నారు. ప్రభుత్వ భూమి, భూసేకర చేసిన భూమి విషయంలో జాగ్రత్తలు చేపట్టాలన్నారు. అసైన్డ్ భూముల్లో ఉన్న పేదవారికి పట్టాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సిసిఎల్ఏ నుండి ఏలాంటి ఉత్తర్వులు కావాలన్న సమాచారం ఇవ్వాలన్నారు.జిల్లాలోని ఎర్రుపాలెం మండలం మూలుగుమాడును రీ సర్వే కి పైలట్ గ్రామంగా ఎంపిక చేశామన్నారు. పైలట్ గ్రామంలో రీ సర్వే పూర్తిచేస్తే, భవిష్యత్తులో రాష్ట్ర మంతటికి రీ సర్వే కి సమస్యలు విషయమై క్లారిటీ వస్తుందన్నారు. రీ సర్వే లో ప్రజల ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని, రీ సర్వే తో నక్ష తయారుతో మంచి జరుగుతుందా, సమస్యలు పరిష్కారం అవుతున్నాయా, ఎందరికి మంచి జరుగుతుంది వాస్తవ నివేదిక సమర్పించాలన్నారు.జూన్ 2 నుండి అన్ని మండలాల్లో సర్వేకి, మండలానికి 2 టీములు సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో 465 మంది లైసెన్స్ సర్వేయర్లకు దరఖాస్తు చేశారని, రిటైర్, ప్రస్తుత సర్వేయర్లతో వీరందరికి శిక్షణ ఇవ్వాలన్నారు. శిక్షణ సోమవారం నుండి ప్రారంభించాలని, శిక్షణకు జిల్లాలో పక్కా ప్రణాళిక చేయాలన్నారు. ఎదులాపురం మునిసిపాలిటీ ని ఆదర్శంగా తీర్చిద్దేందుకు చేపట్టాల్సిన పనుల విషయమై ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. మునిసిపాలిటీ లో 32 వార్డులు, 60 వేల జనాభా ఉందన్నారు. పారిశుద్ధ్యం, పెండింగ్ బిల్లులు, అనుమతులపై దృష్టి పెట్టాలన్నారు. వ్యర్థాల నుండి ఆదాయం సమకూరే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. కావాల్సిన సిబ్బంది ఏర్పాటుచేస్తామన్నారు. ప్రభుత్వ భూమిని గుర్తించి, రక్షణ చేయాలన్నారు. త్రాగునీటి, రోడ్లు, సదుపాయాల, హై టెన్షన్ వైర్ల తరలింపు కు చర్యలు తీసుకోవాలని అన్నారు. తీగల వంతెన నిర్మాణంలో ఇండ్లు కోల్పోయిన 28 మంది పేదవారికి ప్రత్యామ్నాయ స్థలం చూపాలన్నారు. తక్కువ మొత్తంలో అందంగా మునిసిపాలిటీ ని తీర్చిదిద్దేందుకు ప్రణాళిక చేయాలన్నారు. సమీక్షలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల వేగవంతానికి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించామన్నారు. భూ భారతి క్రింద పైలట్ మండలాల భూ సమస్యల పరిష్కారానికి కార్యాచరణ చేశామన్నారు. ఎదులాపురం మునిసిపాలిటీ లో పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు. మునిసిపాలిటీ అభివృద్ధి కి ప్రాధాన్యత ప్రకారం పనులు చేపట్టనున్నట్లు కలెక్టర్ అన్నారు.ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, ఎదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, తహశీల్దార్లు వెంకటేశ్వర్లు, రమాదేవి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు సన్నిహితుడు యాదగిరి కొడుకు అశోక్ అకాల మృతి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక తన స్వగ్రామం ఇనుగుర్తికి చెందిన సత్తూరి యాదగిరి పెద్ద కుమారుడు అశోక్ అకాల మృతి పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.ఇటీవల అశోక్ అస్వస్థతకు గురికాగా, మెరుగైన చికిత్స కోసం ఎంపీ రవిచంద్ర సికింద్రాబాద్ యశోదా ఆస్పత్రిలో చేర్పించారు.ఆయనకు అందుతున్న వైద్య సేవలు, ఆరోగ్య పరిస్థితి గురించి ఎంపీ రవిచంద్ర డాక్టర్లు, కుటుంబ సభ్యులను ఎప్పటికప్పుడు తెలుసుకోవడమే కాక ఆస్పత్రికి పలుమార్లు స్వయంగా వెళ్లి పరామర్శించడం జరిగింది.దురదృష్టవశాత్తు అశోక్ బుధవారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు.అశోక్ మృతదేహాన్ని ఎంపీ రవిచంద్ర తమ స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తికి తరలించి తన అన్నదమ్ములు వద్దిరాజు కిషన్,వద్దిరాజు దేవేందర్, వద్దిరాజు వెంకటేశ్వర్లు, వద్దిరాజు మోహన్,వద్దిరాజు వెంకటేశ్వర్లు తదితర కుటుంబ సభ్యులతో కలిసి మృతదేహంపై పూలదండలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వద్దిరాజు సోదరులు అశోక్ అంతిమయాత్రలో పాల్గొని,అంతిమ సంస్కారం జరిపించారు.అశోక్ అకాల మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆయన తల్లిదండ్రులు యాదగిరి,సుజాత, భార్య,పిల్లలను ఎంపీ రవిచంద్ర తన సోదరులతో కలిసి ఓదార్చారు, బాధాతప్త హృదయంతో తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు, కుటుంబానికి అండగా ఉంటామని మనోధైర్యాన్ని,భరోసానిచ్చారు.అశోక్ అంతిమయాత్రలో బంధు మిత్రులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీవ్ర సంతాపం ప్రకటించారు.

## రోడ్డు ప్రమాదంలో తండ్రి, కుమారుడు దుర్మరణం..






**తల్లాడ, మే 22 (ప్రజా జ్యోతి న్యూస్):** రోడ్డు ప్రమాదంలో తండ్రి, కుమారుడు దుర్మరణం చెందిన ఘటన గురువారం తల్లాడ మండలం ఎన్టీఆర్ కాలనీ సమీపంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామానికి చెందిన కొత్తపల్లి రాంబాబు(28) అనే వ్యక్తి రామ చంద్రపురం గ్రామంలో నివాసముంటున్న అత్త ఇంటికి వేసవి సెలవులకు కుటుంబ సమేతంగా వచ్చారు. ఈ నేపథ్యంలో వరుసకే బామ్మర్ది అయిన కత్తి తిరుపతిరావు అనే వ్యక్తిని తల్లాడలోని బస్టాండ్లో దింపడానికి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో ప్రమాదం చోటుచేసుకుంది. తల్లాడ నుంచి కల్లూరు వైపు వెళుతున్న బైకును, కల్లూరు నుంచి తల్లాడవైపు వస్తున్న డీసీఎం వ్యాను ఎన్టీఆర్ కాలనీ సమీపంలో ఢీకొట్టడంతో బైక్ పై ఉన్న తండ్రి కొత్తపల్లి రాంబాబు (28), కుమారుడు కొత్తపల్లి క్రిశాంత్(6)రోడ్డు మీద పడిపోవడంతో తలకు బలమైన గాయాలు అయ్యాయి. హుటా హుటీనా 108 ద్వారా క్షతగాత్రులను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే తండ్రి, కొడుకులు మృతి చెందారని వైద్యులు నిర్ధారించారు. మృతుడు రాంబాబుకి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.ఈ సంఘటనతో రెండు గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

# పంట మార్పిడి చేయండి అధిక దిగుబడులు పొందండి ఏఎంసీ దోమా

- రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు విజయవంతం



**సత్తుపల్లి మే22(ప్రజా జ్యోతి):** వేంసూర్ మండలంలోని సొసైటీ కార్యాలయంలో రైతు ముంగిట్లో శాస్త్రవే త్తలు అనే కార్యక్రమాన్ని గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు హాజరై నారు. ఈ సందర్భంగా అనేకమంది రైతులతో శాస్త్రవేత్తలు కలిసి వారికున్న సందేహాలను తీర్చినారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, శాస్త్రవేత్తలు సలహాలు సందేహాలు తీసుకొని పంట మార్పిడి చేయడం వలన అధిక దిగుబడులు వస్తాయని, రైతులు కూడా అభివృద్ధి చెందుతా రని,రైతు బాగుంటేనే దేశం బాగుం టుందని అన్నారు. మన వ్యవసాయ భూమిని బట్టి ఏ పంట వేస్తే అధిక దిగుబడులు వస్తాయో, అధికారులు, శాస్త్రవేత్తల నుంచి ఎప్పటికప్పుడు సలహాలు తీసుకోవాలని అన్నారు. వ్యవసాయ అధికారులు ఎప్పుడూ అందుబాటులో ఉంటున్నారు. పంట ల విషయంలో మీకున్నసందేహాలను వారిని తెలుసుకోవచ్చని అన్నారు. అనంతరం శాస్త్రవేత్తలు రైతులు కలిసి పంటల విషయాలపై అనేక సూచనలు చేసుకున్నారు.సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 50% పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మం త్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారు అభివృ ద్ధి పదం లో ముందుకెళ్లేందుకు సహకరిస్తున్నారని అన్నారు. ప్రతి రైతు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇచ్చే సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గోపాలరావు,శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారి, కాంగ్రె స్ నాయకులు ఎర్ర సత్యం, పుచ్చకా యల సోమిరెడ్డి, ఫక్రుద్దీన్, చంటి కొం డలరావు, అధికారులు రైతులు పాల్గొన్నారు.

# వనంలా కనపడుతున్న డంపింగ్ యార్డ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక డంపింగ్ యార్డ్ లో పేరుకుపోయిన లెగిసి వేస్ట్ ను బయోమైనింగ్ రూపంలో తొలగించి డంపింగ్ యార్డ్ కి ముందుగా ఉన్నటువంటి 8 చదును చేసి దాన్ని మియా వాకి ఫారెస్ట్ ప్లాంటేషన్ కి అణువుగా తయారుచేసి మొక్కలు నాటడం జరుగుతుంది ఇందుకోసం 8 ఎకరాల గాను 10 వేల నుంచి 12 వేల మొక్కలను నాటే కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు మియావాకి ఫారెస్ట్ సంబంధించి 6500 మొక్కలు నాటడం జరిగినది గతంలో ఉన్నటువంటి 80 వేల టన్నుల చెత్తను బయోమైనింగ్ రూపంలో ఇక్కడ నుంచి తొలగించి బయోమైనింగ్ చేసి, ఉన్న ప్లేస్ లో మొక్కలు వేసి ఈ ప్రదేశాన్ని స్వచ్ఛదానంగా, పచ్చదనంగా మార్చడం జరిగింది.నాటినటువంటి అన్నిటికీ పాదులు చేసి మొక్కలు పడిపోకుండా కర్రలు కట్టి ప్రతిరోజు నీళ్లు పెడుతూ సంరక్షించడం జరిగినది అలా సంరక్షించినటువంటి మొక్కలు గురువారం ఇలా ఒక వనంలా డంపింగ్ యార్డ్ కనపడుతుంది ఇంకా ఉన్న ప్లేస్ లో ఈ సంవత్సరం కాను 4000 మొక్కలు నాటడం కోసం ప్రణాళిక సిద్ధం చేయడం జరుగుతుంది.

# సమన్వయంతో పనిచేసి జాబు మేళాను విజయవంతం చేయండి

- ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్




**కారేపల్లి, మే 22, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని అధికారులు, నాయకులు సమన్వయంతో కలిసికట్టుగా పనిచేసే జాబు మేళాను విజయవంతం చేయాలని వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారులు, వివిధ రాజకీయ నాయకులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ సంస్థ వారు, తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కృషితో రేపు శనివారం వైరాలో ఏర్పాటుచేసిన జాబు మేళా గురించి మండల స్థాయి, గ్రామస్థాయి అధికారులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు సమయంతో పనిచేసే మండల పరిధిలోని నిరుద్యోగులకు తెలియపరిచి వారిని వైరా జాబు మేళ కు తీసుకురావాలని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పించాలి, మనందరం సమన్యముతో పనిచేసి నిరుద్యోగుల కు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా కృషి చేయాలని ఆయన అన్నారు. ఇంతవరకు ఏనాడు మన సుజాతనగర్, వైరా నియోజకవర్గ పరిధిలో జాబు మెలాను నిర్వహించలేదు. రేపు వైరాలో జరగబోయే జాబు మేళాను ఎంతో కృషి పట్టుదలతో 80 ప్రైవేటు సంస్థలతో మాట్లాడి ఆ సంస్థ అధికారులందరినీ మన వైరా తీసుకొస్తున్నాము. చదువుకున్న యువత చెడుదారులు పట్టకుండా ఉద్యోగాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టాము, యువతకు ఉద్యోగాలు కల్పించి వారి జీవనోపాధికి సహకరించిన వారము అవుతాము, అందుకు మనందరం కలిసికట్టుగా పనిచేసి వైరాలో జరుగు జాబు మేలని విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎస్. సంపత్ కుమార్, ఎంపీడీవో జి. సురేందర్, ఎంపీఓ. రవీంద్రప్రసాద్, సిఐ బి. తిరుపతిరెడ్డి, ఐ టి డి ఏ ఈ మహేందర్, గ్రామపంచాయతీ సెక్రటరీలు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు భగవాన్ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర గురువారం బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని శ్రీఅభయాంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన మనుమరాలు వద్దిరాజు సహశ్రికను వెంట తీసుకుని ఆలయాన్ని సందర్శించి గోత్ర నామంతో ప్రత్యేక పూజలు చేశారు.తెలంగాణ రాష్ట్రం,ప్రజలు శాంతి సౌభాగ్యాలతో సుభిక్షంగా వర్ధిల్లాలని, బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు నిండూ నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఎంపీ వద్దిరాజు భగవంతున్ని వేడుకున్నారు.ఈ సందర్భంగా వేద పండితులు ఎంపీ వద్దిరాజుకు సాదర స్వాగతం పలికి కండువా,పూలదండతో సత్కరించి,పండ్లు, తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు పలికారు.

# అతి బలవంతా... శ్రీరామ దూత



**నేలకొండపల్లి, మే 22 ప్రజా జ్యోతి :** మండలం లోని వివిధ గ్రామాలలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలంలోని చెరువుమాధారం లో ఆంజనేయస్వామి విగ్రహం వద్ద పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య, అమరగాని యల్లయ్య, మరికంటి రేణుబాబు, పెదల్లి సిద్దయ్య పాల్గొన్నారు. కొత్తకొత్తూరు దేవాలయంలో యాగం నిర్వహించారు.పూజారి పంతంగి పవన కుమార్ శర్మ, మాజీ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ పాల్గొన్నారు. కోరట్లగూడెం లో దేవాలయం లో బచ్చలకూరి నాగ రాజు, డేగల మమత, సుబ్బయ్య, శంభయ్య, మార్తి కోటి, కణతాల గోవిందరావు, ఉపేందర్, కణాతాల లీలావతి, డేగల నరసింహారావు లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రం లో బైరాగి గుట్ట వద్ద అన్నదాన కార్యక్రమం ను నిర్వహించారు.వంగవీటి నాగేశ్వరరావు, వేల్పుల గోపినాధ్, కనమర్లపూడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సర్దుబాటును పారదర్శకంగా చేపట్టాలి

- టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వెంగళరావు

**నేలకొండపల్లి, మే 22 ప్రజా జ్యోతి:** ఉపాధ్యాయుల సర్దుబాటు ను పారదర్శకంగా చేపట్టాలని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి. వెంగళరావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం జరిగిన యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు.. డిప్యూటేషన్ పై వెళ్లిన ఉపాధ్యాయు లను వారి మాతృ స్థానానికి వెళ్లలేదని... దాని వలన అనేక సమస్యలు వస్తు న్నాయని అన్నారు. కావునా ఈ సర్దుబాటు లో వారిని వెంటనే మాతృ సంస్థలకు తీసుకొచ్చిన తరువాతనే ఉపాధ్యాయులు సర్దుబాటు ను చేపట్టా లని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక పరమైన బిల్లుల ను, వెంటనే మంజూరు చేయాలని కోరారు. పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకు గత మూడేళ్ల నుంచి చెల్లించకుండా ఇబ్బందులు పెడుతున్నార ని అన్నారు. ఈ పాఠశాలల ప్రారంభం రోజే స్కావెంజర్ ను నియమించాలని కోరారు. 2024 లో చేపట్టిన కులగణన కు సంబంధించి రెమ్యూనిరేషన్ వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈసమావేశంలో మండల కార్యదర్శి కె.గోవిందరావు, బీ.రామారావు, చీనా, కోటేశ్వరరావు, అనిల్, అనిల్, నాగేశ్వరరావు, జ్యోతిర్మయి, జ్యోతి, కోటేశ్వరరావు, వీరబాబు, సురేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలకు భద్రత ఎక్స్ గ్రేషియా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక మహిళ పోలీస్ స్టేషన్ లో భాధ్యతలు నిర్వహిస్తూ అనారోగ్యంతో ఇటీవల మరణించిన హెడ్ కానిస్టేబుల్ కె.తిరుమలరావు, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ జె.క్రిష్ణ కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి 7,99,000/- రూపాయల భద్రత ఎక్సిగ్రేసియా చెక్కు ను గురువారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటా రని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

# బస్తీ దవాఖానాను ఆకస్మిక తనిఖీ

- వైద్య ఆరోగ్య శాఖాధికారి బి కళావతి భాయ్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** గురువారం ఉదయం పది గంటలకు ఖమ్మం అర్బన్ లోని రంగనాయకుల గుట్ట బస్తీ దవాఖానాను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి అకస్మీకంగా తనిఖీ చేసి మెడికల్ ఆఫీసర్ అందిస్తున్న ఓ.పి. సేవలను పరిశీలించారు. డాక్టర్ పేషంట్లతో వ్యవహారిస్తున్న తీరు గమనించారు. అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించి సిబ్బంది అందిస్తున్న సేవలు అడిగి తెలుసుకున్నారు. స్టాఫ్ అందరూ ఉదయం 9 గంటల నుండి సాయింత్రం 4 గంటల వరకు విధుల్లో ఉండాలని, పేషంట్లకు చక్కని సేవలు అందించాలని, వారితో మంచిగా వ్యవహారించాలని, లాబ్ పరీక్షలు నిర్వహించాలని, మందులు సరిపడా అందించాలని, అసంక్రమిత వ్యాధుల పట్ల అందరికి అవగాహన కల్పించాలని, మలేరియ, డెంగ్యూ, క్యాన్సర్, మధుమేహం, హైపర్ టెన్షన్, టి.బి. వ్యాధి గ్రస్థులకు మంచి సేవలు అందించి, కౌన్సిలింగ్ నిర్వహించి ఆరోగ్యవిద్యను అందించాలని కోరారు. విధులపట్ల నిర్లక్ష్యం వద్దని హెచ్చరించారు.





## స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గాలక్ష్మినారాయణ





**నేలకొండపల్లి, మే 22 ప్రజా జ్యోతి:** ప్రత్యేక విద్య ఉపాధ్యాయుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గా మారగాని లక్ష్మినారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన అసోసియేషన్ జిల్లా కమిటి సమావేశంలో నూతన కమిటి ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడుగా మారగాని లక్ష్మినారాయణ ప్రధాన కార్యదర్శి గా కె.శ్రావణి నాయుడు, కోశాధికారి గా వై.సూరయ్య, ఉపాధ్యాక్షులు గా వీ. వీరన్న, సంయుక్త కార్యదర్శి గా పి.నరేష్, గౌరవ సలహాదారులు గా నరేష్, కృష్ణయ్య, మహేష్, చంద్రావతి, రాష్ట్ర కమిటి సభ్యులు గా యం. శివకుమార్, రవికుమార్ లు, ఏక్రగీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మారగాని లక్ష్మినారాయణ మాట్లాడారు.... ప్రత్యేక ఉపాధ్యాయలకు – ప్రభుత్వం నుంచి రావాల్సిన సదుపాయాలను, హక్కుల సాధనకై కృషి చేసామని పేర్కొన్నారు.

## సింగరేణి మండలంలో మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన

- **పలు శుభకార్యాలకు హాజరు**
- **పలు బాధిత కుటుంబాలక పరామర్శ**



**కారేపల్లి, మే 22, ప్రజా జ్యోతి:** రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం, వైరా ఎమ్మెల్యే మాళోత్ రాం దాస్ నాయక్ తో కలసి సింగరేణి మండలంలో విస్తృతంగా పర్యటించారు. పలు శుభకార్యాలకు హాజరై, పలు బాధిత కుటుంబాలను పరామర్శిం చారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సంద ర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు రమాదేవి దంప తులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను శాలువాలతో సన్మానించారు. వారింట్లో తేనీటి విందు స్వీకరించారు. ముం దుగా పాత కమలాపురం శివారు చిమ్మనా తండాలో మాజీ రైతు బంధు మండల కన్వీనర్ గుగులోత్ శ్రీను నాయక్, బేబీ దంపతుల కుమారుడి వివాహ రిసెప్షన్ కు హాజరై వినోద్ ప్రియాంక నూతన దంపతులను ఆశీర్వదించారు. అదేవిధంగా మండల కేంద్రంలో ఇటీవల వివాహం జరిగిన ఓ నూతన వధువును ఆశీర్వదించారు. అనంతరం అనారోగ్యంతో బాధ పడుతున్న డాక్ట ర్ సాదిక్ అలీని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. జనవరి 5న మృతిచెందిన అమర్ సింగ్ చిత్రపటానికి పూల మాలవేసి, వారి కుమారుడు సంతోస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## దుంపటి సందీప్ నందినీలకు పెళ్లిరోజు శుభాకాంక్షలు

- **విశ్వబ్రాహ్మణ మహిళా సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** దుంపటి సందీప్ నందిని దంపతుల పెళ్లిరోజు తెలుసుకొని స్వయంగా వారి స్వగృహానికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేపించి శాలువాతో సన్మానించిన విశ్వబ్రాహ్మణ ఖమ్మం జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు గన్నోజ్ గోవిందమ్మ. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఇలాగే పెళ్లిరోజు జరుపుకోవాలని మనస్పూర్తి గా ఆ దేవుని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో వట్టికుటి ఉమ దేవి,వెంకటాచారి, కరాటే వేణు,నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# జీళ్ళచెరువులో వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

- **అభిషేకం, చాలీసా పారాయణము చేసిన భక్తులు**
- **భక్తోత్సవంతో హనుమంతుడి ఊరేగింపు**



**కూసుమంచి మే 22 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో స్థానిక భక్త భజన కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో, హిందూ సంస్కృతి సంప్రదాయ ప్రకారం వేడుకలు నిర్వహించారు. అర్చకులు చిలకమర్రి స్వామినాథన్ చార్యులు ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహానికి 21 రకాల అభిషేకాలు చేసి, ప్రత్యేక పూజలు చేశారు. వందలాది మంది భక్తుల సమక్షంలో అభిషేకం జరిగింది. అనంతరం స్థానిక భక్త భజన కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం చేస్తూ శ్రీరామ నామ స్మరణ పాటలతో భజనలు చేశారు.

**అంగరంగ వైభవంగా ఊరేగింపు.**

హనుమాన్ జయంతి సందర్భంగా జీళ్ళచెరువు గ్రామాల్లోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయం నుంచి గ్రామం మొత్తం శ్రీ హనుమంతుని గ్రామ సేవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక భక్త భజన కమిటీ ఆధ్వర్యంలో మహిళల కోలాటాలతో, భజన పాటలతో ఎంతో వైభవ్వేత్తంగా ఆంజనేయుడు ఊరేగింపు జరిగింది. వీధి వీధిన ఆంజనేయస్వామికి మహిళలు, భక్తులు జలాభిషేకాలు చేస్తూ పూజలు చేశారు. దీంతో గ్రామ మొత్తం జై హనుమాన్, జై శ్రీరామ్ నామస్మరణతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అంబాల సైదులు, పెంద్ర అంజయ్య, చెన్నా వెంకన్న, చెన్న విజయ్ కుమార్, మల్లెల రవికుమార్, గోగుల అంజయ్య, బొడ్డు నరేందర్, చెన్న వీరభద్రం, బూర్లే రవి, దొంతగాని వీరబాబు, ఎల్లయ్య, గుద్దటి బీషు, మదూరి నర్సింహాచారి, గోపి అంజి తదితర భక్తులు పాల్గొన్నారు.

## సైనిక్ ప్రవేశాలలో అర్హ్వత సాధించిన చెవుల రఘునాధ్

- **అభినందించిన గాయత్రి కోచింగ్ సెంటర్ నిర్వాహకులు గునుకుల ఈశ్వరరావు,**




**కల్లూరు మే 22 (ప్రజా జ్యోతి):** దేశవ్యాప్తంగా ఏప్రిల్ 5వ తారీఖున నిర్వహించిన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో మున్సిపాలిటీ కేంద్రంలో అంబేద్కర్ నగర్ కి చెందిన చెవుల నరేష్, భూలక్ష్మి దంపతు ల కుమారుడు చెవుల రఘునాథ్ కు ఆల్ ఇండియా సైనిక్ ప్రవేశ పరీక్షలో 154 మార్కులు సాధించి విజయనగరం కోరుకొండ ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ కు అర్హ్వత పరీక్షకు ఎంపిక అయినందుకు గాయత్రి కోచింగ్ సెంటర్ నిర్వా హకులు గునుకుల ఈశ్వరరావు విద్యార్థికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. తమ కుమారుడు అర్హ్వత సాధించడం పట్ల కోచింగ్ సెంటర్ నిర్వాహకులకు తల్లిదం డ్రులు ధన్యవాదాలు తెలియజేశారు. సైనిక్ స్కూల్ ఫలితాల్లో అర్హ్వత పరీక్షకి అర్హ్వత సాధించడంతో మండల ప్రజలు, స్థానిక అంబేద్కర్ వాసులు అభినందనలు తెలిపారు.

## సింగరాయపాలెంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

- **పెద్ద ఎత్తున హాజరైన భక్తులు, మహా అన్నదాన కార్యక్రమం..**
- **ఏలూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పూజలు చేసిన భక్తులు..**

**తల్లాడ(వైరా), మే 22 (ప్రజా జ్యోతి):** వైరా నియోజకవర్గ పరిధిలోనికొనిజర్ల మండల పరిధిలోని సింగరాయపాలెం గ్రామంలో హనుమాన్ జయంతిని కొత్తూరులో ఉన్న దక్షిణముఖ ఆంజనేయస్వామి వద్ద ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ఏలూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భక్తులు వందల సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. మూడు రోజులుగా చండీయాగం కార్యక్రమాలు నిర్వహించి, చివరి రోజున భక్తులు జయంతిని పురస్కరించుకొని స్వామివారికి పూజలు చేశారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజల కూడా హాజరు కావడంతో ఆ ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా ఏలూరి శ్రీనివాసరావు సకల సౌకర్యాలు కల్పించారు. చండీయాగంలో గ్రామానికి చెందిన ఆరుగురు దంపతులు, ఆలయ కమిటీ నిర్వాహకులు ఏలూరి శ్రీనివాసరావు దంపతులు పీటలపై కూర్చున్నారు. ఎటువంటి అశుభాలు కలగకుండా, విజయాలు సాధించడానికి, పాడి పంటల అభివృద్ధికి కావాల్సిన శక్తిని ప్రసాదించాలని గ్రామంలో చండీయాగం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గత మూడు రోజులుగా ప్రత్యేక యాగాలు ఏర్పాటు చేశారు. భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి హాజరైన భక్తులకు ప్రతి ఒక్కరికి నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## ఖమ్మం కలెక్టర్ కలిసిన గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్ అసోసియేషన్ సభ్యులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక పాకిస్తాన్ భారత్ మధ్య సింధూర్ ఆపరేషన్ పేరుతో యుద్ధంలో వీరమరణం పొందిన సైనికుల సహాయా ర్థం, నా సంఘం తరపున గౌరవ సలహాదారులు నరేందర్ , సలహా మేరకు మన సభ్యులు దేశం మీద ఉన్న గౌరవంతో కొంతమంది వారి యొక్క వ్యక్తిగత అమౌంట్ ఇవ్వడం జరిగింది.అవి కాకుండా మరికొంత రుసుము సంఘం తరపున కూడా ఇవ్వడం జరిగింది.సంఘం సలహాదారులు అదాలత్ నరేంద ర్ నువ్వు నావత్ కిషన్,ఎస్ కే జానీ,వెంపటి వెంకటేశ్వర్లు,నాగ మల్లేశ్వర రెడ్డి,ఉట్ల రఘు,గోవిందు భద్రంవడ్లకొండ శ్రీనివాస్ ,కొంతమంది సంఘం సభ్యులు ఈరోజు కలెక్టర్ ని కలిసి సంఘం తరపున 30 000 రూపాయల చెక్కును భారత సైనిక సహాయార్థం అందించడం జరిగింది,ఈ చక్కటి కార్యక్రమా నికి తమ వంతు కృషిని సహాయాన్ని సమయాన్ని అందించిన ప్రతి సభ్యుడికి సంఘం తరపున పేరుపేరునా ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.

## వి ఎం బంజర్ లో ఘనంగా హనుమాన్ జయంతి



**పెనుబల్లి, మే 22, ప్రజాజ్యోతి:** పెనుబల్లి మండల కేంద్రంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో గురువారం స్వామివారి పుట్టిన రోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. బుధవారం అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో మండప పూజ లు గర్తనాస్యం, బీజనాస్యం, ధాతునాస్యం, నిర్వహించి, శతభిష నక్షత్ర యుక్త మిధున లగ్న పుష్కరాంశం నందు యంత్ర శుభముహూర్తాన గణపతి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహో త్సవం వైభోగమేతంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్ర మాన్ని ప్రధాన అర్చకులు శ్రీరంగం శ్రీనివాస చారి, వేద పండితులు సమస్త యజ్ఞ, హోమ పూజా విధానం సిద్ధం చేశారు. గురువారం హనుమాన్ జయం తి ఉత్సవాన్ని అభయాంజనేయ స్వామి ఆలయంలో సింధూర తిలక వర్ణంలో ముస్తాబు చేసి, గురువారం ఉదయం 6 గంటల నుండి సుప్రభాత సేవ, మంగళ తోరణం, విశ్వక్సేన పూజ, వాసుదేవ పుణ్యాహవచనం, హనుమాన్ రక్షకంకణం, 108 బిందెలతో జలాభిషేకం, హనుమాన్ చాలీసా, సహస్రనామార్చణలు, మహా నివేదనలతో మంత్రపుష్ప పూజ తీర్థప్రసాద వితరణల తో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెనుబల్లి మండల భక్తజన కోటితో ఆలయ ప్రాంగణం జైశ్రీరామ్ నినాదాలతో మారుమోగింది.

# విత్తనాలు, ఎరువులు మరియు పురుగు మందులు చట్టం పై అవగాహన

- డీలర్లు విత్తనాలు, ఎరువులు ఎమ్మార్పీ ధరలకే అమ్మాలి
- రైతులకు అనువుగా ఉన్న విత్తనాల రకాలను అందుబాటులో ఉంచాలి
- ఎరువులు అమ్మకాలు ఈపీఓఎస్ మెషిన్ ద్వారా జరపాలి
- జిల్లా వ్యవసాయ అధికారి: ధనసిరి పుల్లయ్య



**పెనుబల్లి, మే 22, ప్రజాజ్యోతి:** పెనుబల్లి మండలం కేంద్రంలోని పెనుబల్లి రైతు వేదిక లో గురువారం వేంసూర్, సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు మరియు తల్లాడ మండలాల ఎరువులు డీలర్ అందరికీ ఎరువులు అమ్మకాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈపీఓఎస్ మెషిన్‌ద్వారా ఎరువుల అమ్మకాన్ని జరపడానికి కొత్త ఈపీఓఎస్ మెషిన్ యస్.ఎఫ్.ఎల్ కంపెనీ ప్రతినిధులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గౌరవ ఖమ్మం జిల్లా వ్యవసాయ అధికారి ధనసిరి పుల్లయ్య హాజరు కావడం జరిగింది. డీలర్స్ ను ఉద్దేశించి పుల్లయ్య మాట్లాడుతూ వానకాలంలో విత్తనాలు, ఎరువులు ఎమ్మార్పీ ధరలకే అమ్మాలని అలాగే రైతులకు అనువుగా ఉన్న విత్తనాల రకాలను అందుబాటులో ఉంచాలని కోరారు. ఎరువులు అమ్మకాలు ఈపీఓఎస్ మెషిన్‌ద్వారా మాత్రమే జరపాలని డీలర్స్ ను హెచ్చరించారు. రైతు ఆధార్ కార్డు లేకుండా ఎరువులు అమ్మకాలు జరపకూడదని తెలియజేయడం జరిగింది. వానకాలం లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా విత్తనాలు, ఎరువులు మరియు పురుగు మందులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా నిబంధనలు పాటించా లని, లేని పక్షంలో వ్యవసాయ అధికారులు తీసుకొనే చర్యలకు బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వి శ్రీనివాస రెడ్డి సహాయ వ్యవసాయ సంచాలకులు సత్తుపల్లి, విత్తన చట్టం ఎరువులు మరియు పురుగు మందులు చట్టం మీద కూలంకషంగా అవగాహన కల్పించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలిగించకుండా విత్తనాలు ఎరువులు మరియు పురుగు మందులు అమ్మకాలు జరుపుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు ఈపీఓఎస్ మెషిన్ రిజిస్ట్రేషన్ ఆపరేషన్ కు సంబంధించి ప్రతి ఒక్క డీలర్ కు వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 5 మండలాల వ్యవసాయ అధికారులు యరపతినేని శ్రీనివాస రావు సత్తుపల్లి మండలం, పి. రామ్మోహన్ రావు వేంసూర్ మండలం, పెనుబల్లి మండల వ్యవసాయ అధికారి ప్రసాద రాజు, శ్రీమతి ఎం.రూప పాల్గొన్నారు. ఎం.డి. తాజుద్దీన్ తల్లాడ మండలం డీలర్స్ కు విత్తనాలు, ఎరువులు మరియు పురుగు మందులు చట్టం మీద అవగాహన కల్పించారు.

# జర్నలిస్టుల స్వేచ్ఛ హరిస్తే ఊరుకోం..!

- బెదిరింపు చర్యలకు దిగితే సహించం
- జర్నలిస్టులకు అండగా టీడబ్ల్యూజేఎఫ్
- త్వరలో ఫెడరేషన్ ఖమ్మం జిల్లా మహాసభ
- ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షుడు విక్రమ్ రావు, ఆర్మీ వీరులకు సంతాపం
- టీడబ్ల్యూజేఎఫ్ పాలేరు నియోజకవర్గ సభ్యత్వ నమోదు సభలో జిల్లా కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, నాయకులు ఖదీర్, కృష్ణ







**కూసుమంచి మే 22 ప్రజా జ్యోతి :** జర్నలిస్టుల స్వేచ్ఛ హరిస్తే ఊరుకోమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, జిల్లా నాయకులు సయ్యద్ ఖదీర్, జక్కంపూడి కృష్ణ హెచ్చరించారు. జర్నలిస్టులపై బెదిరింపు చర్యలకు పాల్పడితే సహించమన్నారు. ఎటువంటి పరిస్థితుల్లోనైనా జర్నలిస్టులకు టీడబ్ల్యూజేఎఫ్ అండగా ఉంటుందన్నారు. కూసుమంచి లోని రైతు వేదికలో గురువారం నిర్వహించిన టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు సభలో వారు మాట్లాడారు. ఏ జర్నలిస్టు ఏ యూనియన్ లో ఉండాలి అనేది వారి వ్యక్తిగత అంశమని, జర్నలిస్టుల వ్యక్తిగత స్వేచ్ఛను హరించేలా కొన్ని యూనియన్లు వ్యవహరిస్తున్నాయని పేర్కొన్నారు. అటువంటి యూనియన్లకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అదిరిస్తూ బెదిరిస్తూ ఎంతో కాలం జర్నలిస్టులను చెప్పుచేతల్లో ఉంచుకోలేమన్నారు. జర్నలిస్ట్ సోదరులు ఫెడరేషన్ లో సభ్యత్వం పొందేందుకు వస్తున్న క్రమంలో ఆయా జర్నలిస్ట్ సంఘాల నేతలు బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తెలుస్తోందన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ పోరాట స్ఫూర్తితో జర్నలిస్టులు తమ సంఘం వైపు ఆకర్షితులవుతున్న నేపథ్యంలో వక్రమార్గంలో నియంత్రించే చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారనే కారణంతో ఏ ఒక్క జర్నలిస్ట్ నైనా విధుల నుంచి తొలగిస్తే అవసరమైతే యాజమాన్యాలతో మాట్లాడి వారికి అన్యాయం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించాల్సిన యూనియన్లు ఇలాంటి కుట్రపూరిత వైఖరితో జర్నలిస్టులను నియంత్రించడం ఇకమీదట సాగనీయమని అన్నారు. త్వరలో తన సంఘం జిల్లా మహాసభ అంగరంగ వైభవంగా జరగనుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా తమ ఫెడరేషన్ ముందుకు సాగుతోందని తెలిపారు. ఐక్యత, క్రమశిక్షణ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం అంశాలలో ఫెడరేషన్ చూపుతున్న చొరవతో టీడబ్ల్యూజేఎఫ్ ను ఆదరించేందుకు జర్నలిస్టు లోకం సిద్ధంగా ఉందన్నారు. జర్నలిస్టుల సమస్యలపై టీడబ్ల్యూజేఎఫ్ సాగించిన పోరాటాలను వివరించారు. ఆయా పత్రిక, చానళ్ల లలో తమ జిల్లా ప్రతినిధుల ఒత్తిడిలతోనే తమ హక్కులు కాలరాయ బడుతున్నాయని వస్తున్న ప్రచార మాధ్యమాల సమాచారాలు తమను విస్మయానికి గురి చేశాయని అన్నారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం నికార్సుగా పాటుపడేది టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమే అని అభివర్ణించారు. జర్నలిస్టుల ఆరోగ్య, పిల్లల విద్యాపరమైన అంశాల్లో టీడబ్ల్యూజేఎఫ్ చూపుతున్న చొరవపై ప్రశంసలు అందుకుంటోందని చెప్పారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షుడు విక్రమ్ రావు, ఆర్మీ వీరులకు, అమరవీరులకు సమావేశం సంతాపం ప్రకటించింది. ఈ సమావేశంలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా నాయకులు కూరపాటి గోపి, యెగినాటి మాధవరావు, మానుకొండ రవికిరణ్, కొత్త యాకేశ్, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, ఎస్ కే జానీపాష, కె. వెంకటేశ్వరరావు, పెండ్ర అంజయ్య, యాస లక్ష్మారెడ్డి, నాగిరెడ్డి, కొల్లి హరీష్, గోవిందరెడ్డి, కర్ణబాబు, వీ6 దానవీరకర్ణ, వడ్డెబోయిన వెంకయ్య, సతీష్, గోవిందరెడ్డి, వెంకటేశ్వర్లు, సంతోష్, రాజేష్, గోవింద్ వెంకట్, వేముల జనార్ధన్, పోశం నాగార్జున, మెడవరపు రాంబ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో ప్రజల భూ సమస్యలు పరిష్కారం

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- కలెక్టరేట్ లో మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ప్రభుత్వం భూ భారతి, ఇందిరమ్మ ఇండ్లు అంశాలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని, ప్రజల సమస్యల పరిష్కారం దిశగా చర్యలు చేపట్టిందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ధరణి చట్టాన్ని ప్రక్షాళన చేసి, ప్రజలు మెచ్చే విధంగా భూ భారతి చట్టాన్ని తెచ్చామన్నారు. చట్టం విధి విధానాలపై ప్రజల్లో అవగాహన కు మండల కేంద్రాల్లో అవగాహన సదస్సులు చేపట్టినట్లు, రాష్ట్రంలోని 33 జిల్లాలకు గాను 29 జిల్లాల్లో ప్రత్యక్షంగా తాను పర్యటించినట్లు తెలిపారు. ఏ గ్రామం, ఏ ప్రాంతానికి వెళ్లిన ప్రజలు ధరనితో ఎన్ని ఇబ్బందులు పడ్డారో చూశానని అన్నారు. అన్ని ప్రాంతాల ప్రజలు, ఆసాములు భూ భారతి చట్టంపై సంతోషం వెలిబుచ్చారన్నారు. అన్ని జిల్లాల కలెక్టర్ల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకున్నామన్నారు. జిల్లాలోని నేలకొండపల్లి మండలాన్ని పైలట్ మండలంగా ఎంపిక చేసి, అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, దాదాపు 3200 దరఖాస్తులు స్వీకరించామన్నారు. దరఖాస్తుల్లో 50 శాతానికి పైగా సాదా బైనామ కి సంబంధించి ఉన్నాయని, కోర్ట్ లో సాదా బైనామ కి సంబంధించి కేస్ వెకేట్ కాగానే పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. జూన్ 2 నాటికి మొదటి విడత పైలట్ మండలాల అన్ని సమస్యలు, రెండో విడత 28 మండలాల్లో సత్వర పరిష్కార సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. సాగుయోగ్యమైన అసైన్డ్ భూముల్లో ఉన్న కడు పేదవారికి పట్టాలు ఇస్తామన్నారు. జూన్ 3 నుండి 20 వరకు భూ భారతిచట్టం ద్వారా రెవెన్యూ సమస్యలు పరిష్కారించేందుకు అధికార యంత్రాంగం గ్రామాలకు వస్తుందన్నారు. ప్రతి భూ సమస్య పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధి తో పనిచేస్తారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం పేదవారికి ఇస్తుందని మంత్రి తెలిపారు. అందులో 1.95 లక్షల లబ్ధిదారులను ఇప్పటికే ఫైనల్ చేశామన్నారు. మిగతా 2.55 లక్షల లబ్ధిదారులను ఈ నెలాఖరుకు ఫైనల్ చేస్తామన్నారు. రాష్ట్రంలోని 9800 చెంచు, చెంచు ఉపకులాల కుటుంబాలన్నింటికి పూర్తిగా ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామన్నారు. ఐటీడీఏ ప్రాంతాల్లోని గిరిజనులకు అదనంగా మరో 10 వేల ఇండ్లు ఇస్తామన్నారు. పైలట్ గా ప్రతి మండలం నుండి ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి, 8 వేల ఇండ్లు నిర్మాణాలు జరుగుతున్నట్లు తెలిపారు. ఇండ్లు ప్రారంభించిన వారికి మొదటి విడత పేమెంట్ అందజేశామన్నారు. ప్రతి సోమవారం పేమెంట్ చేపడుతున్నట్లు తెలిపారు. జూన్ 2 న కనీసం వేయి ఇండ్లు నిర్మాణం పూర్తి చేసి, ప్రారంభోత్సవం చేయడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రాబోయే 3-4 సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామన్నారు. లైసెన్స్ సర్వేయర్లకు నోటిఫికేషన్ ఇస్తే, రాష్ట్ర వ్యాప్తంగా 10 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయన్నారు. 50 పనిదినాల్లో వీరికి శిక్షణ ఇచ్చి, అనంతరం పరీక్ష పెట్టి, ఉత్తీర్ణత పొందిన వారిని లైసెన్స్డ సర్వేయర్ గా గుర్తిస్తామన్నారు. ఖమ్మం జిల్లాలో 458 లైసెన్డ్స్ సర్వేయర్ కి దరఖాస్తు చేశారన్నారు. ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం చేసి, నిరుద్యోగ యువతకు ప్రతి నెల ఆదాయం వచ్చే విధంగా కార్యాచరణ చేస్తామన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారైని నియమిస్తామని మంత్రి తెలిపారు. గతంలో విఆర్వో, విఆర్ఏ లుగా పనిచేసిన వారి నుండి అప్షన్లు తీసికొని, వారికి ఈ నెల 27న పరీక్ష నిర్వహించి, ఉత్తీర్ణత పొందిన వారిని గ్రామ రెవెన్యూ అధికారిగా నియమిస్తామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకున్నా, వచ్చిన ఆదాయంతో అప్పులు కడుతూ, అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. కాస్త ఆలస్యమైన ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని అమలు చేస్తామని మంత్రి తెలిపారు.

## కూసుమంచి మండలంలో 18 కుటుంబాలకు పొంగులేటి ఆత్మీయ భరోసా

- కుటుంబ సభ్యులకు అందజేసిన క్యాంప్ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి.



**కూసుమంచి మే 22 ప్రజా జ్యోతి:** మృతుల కుటుంబాలకు అర్థిక చేయూతను అందించేందుకు గౌరవ రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పొంగులేటి ఆత్మీయ భరోసా ను కూసుమంచి మండలంలోని 12 గ్రామాల్లో 18 కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం అందజేశారు. ఇటీవలే పలు కారణాలతో చనిపోయిన వ్యక్తుల కుటుంబాలను ఆదుకునేందుకు గాను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రతి కుటుంబానికి రూ.10వేల చొప్పున అర్థిక సహాయం చేస్తానని ప్రకటించగా, ఆ తరరువాత నుంచి మొత్తం 18 మంది మృతి చెందారు. మండలంలో గట్టుసింగారం 1, కూసుమంచి 2, జీళ్ళచెర్వు 1 గురువాయిగూడెం 2, మల్లేపల్లి 1, కోక్య తండ 2, జెక్కేపల్లి 1, హిరమాన్ తండా 1, నాయకన్ గూడెం1, పోచారం 3, దుబ్బ తండ 1, మంగళ్ తండా 2, మొత్తం 12 గ్రామాల్లో 18 కుటుంబాలకు కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అండగా నిలుస్తారని అన్నారు. చనిపోయిన వ్యక్తులకు ప్రగాడ సంతాపం తెలిపారు. వారి కుటుంబాలకు సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మట్టె గురవయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్తియా సెట్రామ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులుమహ్మద్ హాఫీజుద్దిన్, కూసుమంచి గ్రామం మాజీ ఎంపీటీసీ మాదాసు. ఉపేందర్, రామ సహాయం వెంకట్ రెడ్డి, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, బజ్జూరి. వెంకటరెడ్డి, ఎడవల్లి ముత్తయ్య, రమేష్ రెడి , కంచర్ల సుధీర్ రెడ్డి, లింగారెడ్డి, భీష్మ చారి, వీరన్న, గంగన్న, చెన్ను వెంకటరమణ, అయిత గాని నాగేశ్వరరావు, మొక్క ఉపేందర్, జర్పుల. శ్రీనివాస్ , చాట్ల. సత్యనారాయణ, నెల్లూరి వీరభద్రం, వీరారెడ్డి, మునిగంటి రాములు, వాక. సుధారాణి, వీరభద్రం, గోవిందు, చందర్, పాండ్యా, మాజీ సర్పంచ్ శ్రీను, ఎండీ. అహ్మద్ అలీ, జనార్ధన్ గౌడ్, కొండా మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మట్టా.



**సత్తుపల్లి మే22(ప్రజా జ్యోతి )** మండల పరిధిలోని రేజర్ల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఖలీల్, రహీం తున్నీస బేగం వారి కుమార్తె రుక్య తసీమా, కమల్ వివాహ వేడుక గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ హాజరై వధూవరులను ఆశీర్వదించి అభినందనలు తెలియ జేశారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, జక్కుల ప్రభాకర్, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, కమల్ పాషా, గాదే చెన్నారావు, రేజర్ల కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# పేదల ముంగిటికి మోకాలు మార్పిడి చికిత్స

- మమత నుంచి మరిన్ని వైద్య సేవలు
- మమత సంస్థల కార్యదర్శి పువ్వాడ జయశ్రీ




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక పేదల ముంగిటికి మోకాలు మార్పిడి చికిత్సను అందుబాటులోకి తీసుకు వచ్చామని అతి తక్కువ ఖర్చుతో మోకాలు మార్పిడి చికిత్సను అందిస్తున్నామని మమత వైద్య సంస్థల కార్యదర్శి పువ్వాడ జయశ్రీ తెలిపారు. ఇప్పటి వరకు ఆసుపత్రిలో 150 మందికి -అత్యంత విజయవంతంగా మోకాలు మార్పిడి శస్త్ర చికిత్స నిర్వహించినట్లు ఆమె తెలిపారు. 150 మోకాలు మార్పిడి శస్త్ర చికిత్స -విజయవంతంగా పూర్తయిన సందర్భంగా గురు వారం ఆసుపత్రిలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వైద్య బృందానికి జయశ్రీ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జయశ్రీ మాట్లాడుతూ మమత వైద్య సంస్థల ద్వారా పేదలకు నిరంతరం వైద్య సాయం అందిస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన అత్యాధునీక పద్ధతుల్లో మోకాలు మార్పిడి శస్త్ర చికిత్సను నిర్వహిస్తున్నామని పేదలకు అందుబాటులో కార్పొరేట్ సేవలను మమత అందిస్తుందని జయశ్రీ తెలిపారు. అన్ని రకాల వ్యాధులకు మమత సంస్థ ద్వారా పేదలకు వైద్య సాయం అందిస్తున్నామని ఆమె తెలిపారు. మారిన పరిస్థితుల్లో రోగ నివారణ ఆర్థిక అంశాలతో ముడిపడినందున వీలైనంత మేర ఉచిత సేవలను -అందించేందుకు మమత సంస్థ ప్రయత్నిస్తుందని ఆమె తెలిపారు. ప్రముఖ మోకాలు శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ వీరగంధం ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటి వరకు నిర్వహించిన 150 ఆపరేషన్లు నూటికి నూరు శాతం విజయవంతమయ్యాయని ఏ ఒక్కరికి ఎటువంటి ఇబ్బంది -జరగలేదని ఆయన తెలిపారు. ఇతరత్రా సమస్యలు తలెత్తకుండా శస్త్ర చికిత్స నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మమత వైద్య, విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ నరేన్, డాక్టర్ సాయి శిరణి, మమత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనురాధ, మమత ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామస్వామి, ఆర్థోపెడిక్ ప్రొఫెసర్ డాక్టర్ వేణుగోపాల్, సర్జన్ డాక్టర్ బాలకృష్ణ, ఆసుపత్రి ఏవో టివి బాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణకు జీవనాడి కాళేశ్వరం,ఇది దేశానికే గర్వకారణం - మాజీ ఎంపీ నామ

- రైతన్నల కడగండ్లు తీర్చిన కాళేశ్వరం – మాజీ ఎంపీ నామ
- రాజకీయ కక్షతోనే కేసీఆర్ పై కుట్రలు – మాజీ ఎంపీ నామ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక కాళేశ్వరం ప్రపంచంలోనే అతి పెద్ద ఎత్తిపోతల సాగునీటి పథకమని, దీని నిర్మాణంలో అక్రమాలు జరిగాయనే నిందారోపణలతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు నోటీసులు జారీ చేయడం రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. దేశానికి గర్వకారణంగా, తెలంగాణ రాష్ట్రానికి జీవనాడిగా నిలిచిన ఈ ప్రాజెక్టు లక్షల ఎకరాల బీడు భూములకు సాగునీరందించి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే కాక ప్రజల దాహార్తి తీర్చిన ప్రాజెక్ట్ కాళేశ్వరం అని నామ వివరించారు. కేసీఆర్ దూరదృష్టితో నిర్మించిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకం కేంద్ర ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు సాధించి భారత దేశ నీటి పారుదల రంగంలో సరికొత్త రికార్డులు సృష్టించిందన్నారు. దీని వల్ల భూగర్భ జలాలు పెరగడంతో రైతులు మూడు పంటలు సాగుచేసే స్థితికి చేరుకున్నారన్నారు. ఈ ప్రాజెక్టు విశిష్టత గురించి తాను పలుమార్లు 17వ లోక్ సభ లో మాట్లాడటం జరిగిందని, దీనికి జాతీయ హోదా కల్పించి నిధులు కేటాయించాల్సిన అవరసం గురించి వివరించానని ఒక ప్రకటనలో నాగేశ్వరరావు పేర్కొన్నారు. దేశంలో నీటి కొరత రాకుండా నదుల అనుసంధానం విషయంలో జాతీయ స్థాయిలో ఒక విధానాన్ని తీసుకురావాలని తాను కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా నామ గుర్తు చేశారు. రైతన్నల కడగండ్లు తీర్చిన కాళేశ్వరం ప్రాజెక్ట్ సృష్టికర్త కేసీఆర్ పాలనలో రాష్ట్రం సాధించిన అభివృద్ధిని తక్కువచేసే ప్రయత్నాలు, కుట్రలను ప్రజలు ఏ మాత్రం అంగీకరించరని ఆయన స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఇప్పుడు, ఇక ముందు కూడా తెలంగాణ రాష్ట్రానికి, ప్రజలకు గర్వ కారణంగా నిలుస్తుందని నామ నాగేశ్వరరావు వివరించారు.

## టిజెఎఫ్ రజతోత్సవ వేడుకలను జయప్రదం చేయండి

- జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆది నారాయణ, చిర్రా రవి
- టిజేఎఫ్ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్తులు అనే విధానంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ఏర్పడిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టిజెఎఫ్) యూనియన్ పురుడుపోసుకొని 25 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా ఈ నెల 31న హైదరాబాద్ లో అట్టహాసంగా జరగనున్న రజతోత్సవ ప్రారంభ వేడుకలను జయప్రదం చేయాలని టిజెఎఫ్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఆకుతోట ఆది నారాయణ, చిర్రా రవిలు పిలుపునిచ్చారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం టియుడబ్ల్యూజే (టిజెఎఫ్) వాల్ పోస్టర్ ను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ.. చిర్రా రవి లు మాట్లాడుతూ.. తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రజతోత్సవ సంబరాలను నిర్వహించబోతున్నామని, ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.24న ఆర్టిఐ కమిషనర్ సీనియర్ జర్నలిస్ట్ పివి శ్రీనివాసరావు కు అభినందన సభ ఆర్టిఐ కమిషనర్ గా బాధ్యతులు చేపట్టిన ఖమ్మంకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ పివి శ్రీనివాసరావుకు ఈ నెల 24న ఖమ్మంలో ఆత్మీయ అభినందన సభను నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి శెట్టి రజనీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, వనం నాగయ్య, మందుల ఉపేందర్, దుంపల భాస్కర్, శ్రీధర్ శర్మ, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, నరాని సాయి, కెమెరామెన్ల సంఘం పృధ్వి, గడ్డం సతీష్, శంకర్, నాయకులు వెంకటకృష్ణ, పిసిడబ్ల్యూ నరేష్, పొన్నెబోయిన పానకాలరావు, ఉల్లోజు రమేష్ , ఇసంపల్లి వెంకటేశ్వర్లు, నల్లమోతు శ్రీనివాస్, వెంపటి నాయుడు, రాజేందర్ రెడ్డి, గిరి తదితరులు పాల్గొన్నారు.